సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం | 3 | అక్టోబర్ | 2022

ఐదు తరాల అపూర్వ కలయిక



అరకులోయ రూరల్: మండలంలోని మాడగడ పంచాయతీ బెంజిపూర్ గ్రామంలో ఐదు తరాలకు చెందిన కుటుంబ సభ్యులు ఆదివారం కలుసుకున్నారు. బెంజిపూర్ లూథరన్ మిషన్ చర్చిలో పాస్టర్ సంజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రార్థనలో అదే గ్రామానికి చెందిన బెంజిమాన్‌దాస్ కుటుంబానికి చెందిన 120 మంది సభ్యులు పాల్గొన్నారు. వీరింతా వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఇలా అందరూ కలుసుకోవడం సంతోషంగా ఉందని బెంజిమాన్‌దాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర గవర్నర్ విశాఖ రాక

మహారాణిపేట(విశాఖ దక్షిణ): రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ సోమవారం విశాఖ వస్తున్నారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో సాయంత్రం 4.30 గంటలకు నగరానికి చేరుకొని నేరుగా సాగర్‌నగర్ బీ పార్కు వద్ద ఉన్న పేమ వెల్‌నెస్ సెంటర్‌కు వెళ్తారు. సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7 గంటల వరకు సెంటర్‌లో ఉంటారు. రాత్రి 8 గంటలకు విమానంలో తిరిగి గన్నవరం వెళ్తారు.

న్యూస్‌రీల్

గిరిజన మహిళలకు ఉద్యోగ అవకాశాలు

అడ్డతీగల: ప్రేరణ కార్యక్రమంలో భాగంగా పోలీసుశాఖ ద్వారా నిరుద్యోగ గిరిజన మహిళలకు టాటా టెక్నాలజీస్ సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు అడ్డతీగల సీఐ వై.రాంబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలోని ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో ఏడు నుంచి పన్నెండు రోజుల పాటు శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ అనంతరం ఉద్యోగాలు ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. 18 నుంచి 20 ఏళ్ల మధ్య వయస్సు, ఇంటర్మీడియెట్ విద్యార్హత కలిగి ఉండాలని. 2020,21,22 సంవత్సరాల్లో ఏగ్రూప్‌లోనైనా ఉతీర్ణత పొందిన వారు అర్హులని తెలిపారు. నెలకు రూ.17 వేల జీతభత్యాలతో పాటు ఉచిత వసతి,భోజనం,రవాణా సదుపాయం కల్పిస్తారని పేర్కొన్నారు. ఉద్యోగం పొందిన వారు తమిళనాడులోని హోసూరులో పనిచేయవలసి ఉంటుందని, ఆసక్తి గల గిరిజన మహిళలు సమీపంలోని పోలీస్‌స్టేషన్ వద్ద వివరాలు నమోదుచేయించుకోవాలన్నారు. ఈనెల 8న చింతపల్లి, 10న రంపచోడవరాలలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

శిశువును ఆస్పత్రిలో ఉంచేందుకు నిరాకరణ

బతిమాలి తల్లిదండ్రులను ఒప్పించిన వైద్యుడు



బాలింతను బతిమాలుతున్న డాక్టర్ నరేష్

చింతపల్లి: ఆస్పత్రిలో ఉండి తమ బిడ్డకు వైద్యసేవలు అందించడానికి నిరాకరించిన దంపతులను స్థానిక వైద్య నిపుణుడు నచ్చజెప్పి, బతిమాలి ఒప్పించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గూడెంకొత్తవీధి మండలం దారకొండ పంచాయతీ గెత్తంపాడుకు చెందిన పాంగి సానూ(40) 9వ కాన్పుకోసం గత నెలలో చింతపల్లి కమ్యూనిటీ ఆస్పత్రిలో చేరింది. 27న పాపకు జన్మనిచ్చింది. శిశువుకు పచ్చకామెర్ల లక్షణాలు ఉండడంతో కొద్దిరోజులు పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలని పిల్లల వైద్యనిపుణుడు నరేష్ సూచించారు. అయితే సానూ, ఆమె భర్త నిరాకరించి, పాపను తీసుకుని వెళ్లిపోయేందుకు బయటకు వచ్చేశారు. గమనించి డాక్టర్ నరేష్ వారిని అడ్డుకున్నారు. శిశువు కోలుకునే వరకు వెళ్లడానికి వీల్లేదని వారించారు. అయినా వారు మొండికేయడంతో బతిమాలి, నచ్చజెప్పి సిబ్బంది సాయంతో మళ్లీ వార్డులో చేర్పించారు. వారు పారిపోకుండా ప్రత్యేకంగా సిబ్బందితో నిఘా పెట్టారు.

విస్తారంగా వర్షాలు




పాడేరులో కురుస్తున్న వర్షం

సాక్షి,పాడేరు: జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ప్రధాన గెడ్డలు,వాగుల్లో వరద ఉధృతి నెలకొంది. ఉదయం పొగమంచు కురుస్తున్నప్పటికీ మధ్యాహ్నం నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం మధ్యాహ్నం పాడేరు, జి.మాడుగుల,హుకుంపేట,పెదబయలు రోడ్డులో భారీ వర్షం కురిసింది. ఘాట్‌రోడ్డులో భారీ వర్షాలు కురుస్తుండంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం 95.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.పాడేరులో 19.2,ముంచంగిపుట్టులో 18.4, అనంతగిరిలో 14.6, అరకులోయలో 11.2,పెదబయలులో 10.2, జి.మాడుగులలో 7.4.చింతపల్లిలో 4.4, కొయ్యూరులో 3.8, హుకుంపేటలో 2.4, అడ్డతీగలలో 1.4,వై.రామవరంలో 1.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

జూలో వన్యప్రాణి వారోత్సవాలు ప్రారంభం

ఆరిలోవ(విశాఖ తూర్పు): విశాఖపట్నంలోని ఇందిరాగాంధీ జూ పార్కులో 68వ వన్యప్రాణి వారోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాలు పోటీలు నిర్వహించారు. బర్డ్ వాక్, సీతాకోక చిలుకలు పార్కులో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు జంతువులు, పక్షులు వేషధారణలో ఆకట్టుకున్నారు. వారోత్సవాలను ప్రారంభించిన విశాఖ డీఎఫ్‌వో అనంత్ శంకర్ మాట్లాడుతూ వన్యప్రాణులను సంరక్షించాలన్నారు. వన్యప్రాణులపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, వాటితో స్నేహంగా మెలగాలని తెలిపారు. జూ క్యూరేటర్ నందనీ సలారియా తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో మరో జలపాతం



హుకుంపేట: మండలంలోని రాప పంచాయతీ మంగళిమామిడి గ్రామ సమీపంలో మరో జలపాతం వెలుగులోకి వచ్చింది. ఈ దుడుమ జలపాతాన్ని జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం ఆదివారం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, కలెక్టర్,ఐటీడీఏ పీవోల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా ఈ జలపాతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొప్పుల లక్ష్మయ్య,స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు కోరాబు నాగలక్ష్మి, యువజన విభాగం మండల కార్యదర్శి వెంకట్,నాయకులు చప్పల మహేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లిగా జగజ్జనని



రాజవొమ్మంగి: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా దుర్గాదేవి ఆదివారం సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో అమ్మవారిని పెన్నులతో అలంకరించారు. దూసరపాము, కొండపల్లి, చెరకుంపాలెం, వట్టిగెడ్డ, లాగరాయి, శరభవరం, రాజవొమ్మంగి శివాలయం కొండపై గల అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. జి.మాడుగుల, అడ్డతీగల, వై.రామవరం, పాడేరు మండలాల్లో ప్రత్యేక పూజలు జరిపారు.

పాత వాహనాలకూ హై సెక్యూరిటీ!

- ఇకపై తప్పనిసరి చేసిన రవాణా శాఖ
- ఫ్యాన్సీ నంబరు ప్లేట్లకు చెక్
- ఉల్లంఘిస్తే జరిమానాలు, కేసులు





సాక్షి, విశాఖపట్నం: ఇన్నాళ్లూ మోటారు సైకిళ్లు, కార్లకు ఇష్టం వచ్చిన నంబరు ప్లేట్లతో రయ్‌రయ్ మంటూ దూసుకుపోతున్నా రవాణా శాఖ అధికారులు చూసీ చూడనట్టు ఉండేవారు. నంబరు ప్లేట్లపై అడ్డదిడ్డంగా పేర్లు, పిచ్చి రాతలూ ఉన్నా అంతగా పట్టించుకునే వారు కాదు. ఇకపై వీరు అలా చూస్తూ ఊరుకోరు. పాత వాహనాలకు సైతం హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు (హెచ్‌ఎస్‌ఆర్‌పీ) తప్పనిసరి అయింది. కొత్త కార్లు, బైక్‌లు, ఇతర వాహనాలకు హైసెక్యూరిటీ రిజిస్ట్రేషన్ నంబరు ప్లేట్లను విధిగా అమర్చాలన్న నిబంధన ఇప్పటికే అమలులో ఉంది. దీంతో కొత్త వాహనాల కొనుగోలు సమయంలోనే యజమాని నుంచి డీలర్లు హై సెక్యూరిటీ నంబరు ప్లేటుకయ్యే మొత్తాన్ని వసూలు చేస్తున్నారు. వాహనాన్ని డెలివరీ చేసిన నెల రోజుల లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవలసి ఉంటుంది. ఈ లోగానే వాహనానికి నంబరు కేటాయింపు జరుగుతుంది. ఆ నంబరును డీలరుకు చెబితే హై సెక్యూరిటీ నంబరు ప్లేటు సిద్ధం చేసి వాహనానికి అమరుస్తారు. ఇదంతా కొత్త వాహనాలకు జరుగుతున్న ప్రక్రియ. కానీ ఇకపై పాత వాహనాలకు కూడా హైసెక్యూరిటీ నంబరు ప్లేట్లను తప్పనిసరి చేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలివ్వడంతో రవాణా శాఖ అధికారులు ఆ దిశగా సన్నద్ధమవుతున్నారు. ఇప్పుడు నడుస్తున్న పాత వాహనాలకూ విధిగా హైసెక్యూరిటీ నంబరు బోర్డులు అమర్చుకోవాలన్న విషయాన్ని ముందుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం ద్వారా సంబంధిత యజమానులకు తెలియజేయనున్నారు. దీనికి కొన్నాళ్ల గడువు ఇవ్వనున్నారు. అప్పటికీ మార్చుకోకపోతే నిబంధనల ప్రకారం జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామని విశాఖపట్నం జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ రాజారత్నం ×సాక్షి×తో చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇకపై యజమానులు తమ పాత వాహనాలకు ప్రభుత్వ నిర్దేశిత హై సెక్యూరిటీ నంబరు ప్లేట్లను అమర్చుకోవాలని సూచించారు. హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ నంబరు ప్లేట్ల అమర్చుకోదలచిన వారు 'ఏపీఆర్‌టీఏసిటిజన్.ఈప్రగతి.ఓఆర్‌జీ' అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లి హెచ్‌ఎస్‌ఆర్‌పీ విభాగంలో నంబరు ప్లేట్‌ను బుక్ చేసుకోవచ్చని రవాణా శాఖ అధికారులు సూచిస్తున్నారు.

ఏ వాహనానికి ఎంత చలానా?

వాహన శ్రేణి	రుసుము
టూ వీలర్	రూ.245
త్రీ వీలర్	రూ.282
కార్లు/జీపులు వగైరా	రూ.619
భారీ వాహనాలు	రూ.649

హై సెక్యూరిటీ ప్లేట్లు ఎందుకు?

- హైసెక్యూరిటీ నంబరు ప్లేట్లను అమర్చుకోవడం ద్వారా వాహనాల చోరీ, దొంగ రవాణాలకు చెక్ పెట్టవచ్చు. వీటికున్న చిప్ ద్వారా దొంగిలించిన వాహనాలను గుర్తించవచ్చు.
- నంబరు ప్లేట్లపై పిచ్చి రాతలు, గీతలు, బొమ్మలు, పేర్లు, వంకర తిరిగిన నంబర్లు రాయడానికి వీలు పడదు.
- వాహనానికి ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సాధారణ నంబరు ప్లేట్లను గుర్తించడం కష్టం అవుతుంది. అదే హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ నంబరు ప్లేటు అయితే కారు యజమాని చిరునామాతో సహా గుర్తించవచ్చు.
- ప్రభుత్వమే వీటిని నంబరుతో జారీ చేస్తున్నందున నంబరు ప్లేట్ల విషయంలో అవతకవకలకు ఆస్కారం ఉండదు.
- వీటిని ఒకసారి అమరిస్తే తొలగించడం అంత సులువు కాదు.
- ఒకే వాహన రిజిస్ట్రేషన్ నంబరును వివిధ వాహనాలకు ఉపయోగించే వీలుండదు.

సింహగిరిపై ఆయుధపూజ



అప్పన్న ఆయుధాలకు పూజ నిర్వహిస్తున్న అలంకారి కరి సీతారామాచార్యులు

సింహాచలం: సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో జరుగుతున్న విజయదశమి మహోత్సవాల్లో భాగంగా మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వేంజేసిన సింహవల్లీతాయారు సన్నిధిలో ఈ పూజలను శాస్త్రోక్తంగా జరిపారు. శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆయుధాలైన గద, ధనస్సు, బాణం, కత్తి, పరశురామ గొడ్డలి, ఖైజార్ తదితర ఆయుధాలను ఉంచారు. విష్వక్సేన పూజ, పుణ్యావాచనం, ఆయుధ దేవాత ఆవాహనం, ఆరాధన నిర్వహించారు. ఆయుధాలకు హారతులిచ్చారు. అనంతరం పూజలో ఉంచిన ఆయుధాలను సింహవల్లీ తాయారుకి అలంకరించారు. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు ఈ పూజ నిర్వహించారు. ఈనెల 5వ తేదీ విజయదశమి వరకు సింహవల్లీ తాయారు సన్నిధిలోనే ఆయుధాలను ఉంచుతారు. దసరా పూజల్లో భాగంగా ఉదయం స్వామివారి సన్నిధిలో శ్రీరామ నవరాత్ర పారాయణాన్ని అర్చకులు పఠించారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే నిర్వాసితులకు పూర్తి న్యాయం

ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



గిరిజనేతర నిర్వాసితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

వీఆర్‌పురం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలోనే పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు పూర్తి న్యాయం జరుగుతోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని 41.15 కాంటూరు పరిధిలోని 14 ముంపు గ్రామాల్లోని 570 మంది గిరిజనేతర నిర్వాసితులకు ఆదివారం ఆమె అర్‌అండ్‌ఆర్ కాలనీ ఇళ్లపట్టాలను పంపిణీ చేశారు. రేఖపల్లి మినీగురుకుల ప్రాగణంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో పలు లోపాలతో పోలవరం ఆర్‌అండ్‌ఆర్ సర్వే నిర్వహించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. అర్హత ఉన్నా అప్పటి తప్పిదాల వల్ల కొంత మంది నిర్వాసితులు ఫస్ట్ లిస్టులో ఆర్‌అండ్‌ఆర్ పొందలేకపోయారని తెలిపారు. అలాంటి వారందరికీ అదనపు సర్వే ద్వారా న్యాయం చేసేలా కృషి చేస్తున్నామన్నారు. నోటిఫికేషన్ సమయానికి పలు ముంపు గ్రామాల్లో యువతీ,యువకులు 18 సంవత్సరాలు పూర్తి కాకపోవడంతో ఆర్‌అండ్‌ఆర్ వర్తించలేదని చెప్పారు. అలాంటి వారందరి విషయాన్ని సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు ప్రాంతంలో ఉన్న శ్రీరామగిరి సుందర సీతారామచంద్రస్వామి ఆలయానికి ప్రత్యామ్నాయంగా పశ్చిమగోదావరి జిల్లాలో రామ్‌గోపాలపురంలో ఆలయ నిర్మాణం చేసేలా చర్యలు జరుగుతున్నాయన్నారు. నిర్వాసిత ఇంటి యజమాని మరణించినట్టయితే అతని వారసుడికి ఎఫ్‌ఎంసీ ద్వారా పరిహారం సొమ్ము పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, తహసీల్దార్ ఎస్.శ్రీధర్, ఎంపీడీవో ఆర్.ఫణిధర్, ఇన్‌చార్జ్ ఈవోపీఆర్‌డీ పి.వెంకటేశ్వర్లు, వెలుగు ఏపీఎం సుధాకర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పొడియం గోపాల్, వ్యవసాయ సలహామండలి సభ్యుడు ముత్యాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచర్ల గంగులు,సొసైటీ చైర్మన్ ముత్యాల మురళి, ఎస్టీఎస్సీవిజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, వైఎస్సార్‌సీపీ అరకు పార్లమెంట్ కమిటీ సభ్యుడు బొడ్డు సత్యనారాయణ,ఎంపీపీ కారం లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి, వైస్ ఎంపీపీ ముత్యాల గంగాభవాని, రేఖపల్లి ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజలక్ష్మి,కూనవరం జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ, ఎంపీపీ పాయం రంగమ్మ,చింతూరు ఎంపీపీ సవలం అమల, సర్పంచ్‌లు పిట్టా రామారావు,సోడె నరసమ్మ,వడ్డానపు శారద,మూట్ల బాలరాజు ,పూనెం సరోజని తదితరులు పాల్గొన్నారు.

ప్రాతఃస్మరణీయులకు ఘన నివాళులు

వాడవాడలా మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి



గాంధీ, లాల్ బహుదూర్‌శాస్త్రి చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్



గాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రి చిత్రపటాల వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీ మాధవి



పాడేరులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



రంపచోడవరంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

సాక్షి,పాడేరు: ప్రాతః స్మరణీయులు జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిలకు జిల్లా ప్రజలు ఘనంగా నివాళులర్పించారు. వారి జయంతి వేడుకలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. పాడేరు కలెక్టరేట్‌లో గాంధీజీ, లాల్‌బహుదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి కలెక్టర్ సుమిత్ కుమార్ నివాళులర్పించారు. పాడేరు ఐటీడీఏలో మహాత్మాగాంధీ చిత్రపటానికి ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాడేరు మెయిన్‌రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నర్సింగరావు, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింసా మార్గం ద్వారా మహాత్మాగాంధీ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని ఆమె గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎస్వీ రమణమూర్తి, జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షురాలు ఎం.సరస్వతి, సర్పంచులు సీదరి రాంబాబు, లకే పార్వతమ్మ, ఉపసర్పంచ్ పసుపుల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు లకే రామకృష్ణ పాత్రుడు, కుంతూరు నర్సింహమూర్తి, సీనియర్ నాయకులు మినుముల కన్నాపాత్రుడు, సూరిబాబు, సుశీల, ఊర్వశిరాణి, నాగేంద్ర, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

కొయ్యూరు: గాంధీజీ ఆశయసాధనకు అందరూ కృషి చేయాలని అరకు ఎంపీ గొడ్డేటి మాధవి అన్నారు. మహాత్మాగాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు ఆదివారం ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అహింసను ఆయుధంగా చేసుకుని స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుకు నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ సేవలను ఈ దేశం ఎన్నటికీ మరువదన్నారు.

గాంధీజీ కలలు సాకారం చేయాలి

రంపచోడవరం: గాంధీజీ కన్న కలలు సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. రంపచోడవరంలో ఆదివారం నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారు.ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, స్థానిక సర్పంచ్ మంగా బొజ్జయ్య, ఎంపీటీసీలు తుర్రం వెంకటేశ్వర్లుదొర, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్‌లాలీ,గుడి చైర్మన్ బొబ్బా శేఖర్, ఉప సర్పంచ్ పీఎం కన్నబాబు,సర్పంచ్ ప్రసాద్,మండల కన్వీనర్ రామన్నదొర పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాల్లో జోష్



వంజంగి హిల్స్‌పై దట్టంగా కురుస్తున్న పొగమంచు

సాక్షి,పాడేరు/అనంతగిరి/డుంబ్రిగుడ/అరకులోయ రూరల్: దసరా సెలవుల నేపథ్యంలో మన్యంలోని పర్యాటక ప్రాంతాలు రద్దీగా మారాయి. ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రాగుహలకు శని, ఆదివారాల్లో పర్యాటకులు పోటెత్తారు. శనివారం 3 వేల మంది సందర్శించగా రూ.3.30 లక్షలు, ఆదివారం 4వేల మంది సందర్శించగా రూ.3.75 లక్షల ఆదాయం లభించినట్టు మేనేజర్ గౌరీ శంకర్ తెలిపారు. కటికి, తాటిగుడ, సరియా, డముకు వ్యూపాయింట్ తదితర పర్యాటక ప్రాంతాలు పర్యాటకులతో కళకళలాడాయి.

అరకు–విశాఖ ప్రధాన రహదారిలో రద్దీ

సందర్శిత ప్రాంతాలకు పర్యాటకులు కార్లు, ద్విచక్ర వాహనాలు, ప్రైవేటు బస్సుల్లో తరలిరావడంతో అరకు–విశాఖ ప్రధాన రహదారి రద్దీగా మారింది. ఘాట్‌రోడ్డులోని మంచు అందాలను ఆస్వాదిస్తూ పర్యాటకులు ప్రయాణం సాగించారు. ఘాట్‌రోడ్డులోని జలపాతాలు కనువిందు చేస్తూ చూపరులను ప్రత్యేకంగా ఆకర్షించాయి.

చాపరాయి వద్ద..

డుంబ్రిగుడ మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం పరిసరాలు ఆదివారం పర్యాటకులతో సందడిగా మారాయి. మైదాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో సందర్శకులు తరలివచ్చారు. చిన్నాపెద్దా తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆట పాటలతో గడిపారు. అరకులోయ ఆదివారం పర్యాటకులతో సందడిగా మారింది. స్థానిక గిరిజన మ్యూజియంను 1,860 మంది పర్యాటకులు సందర్శించగా రూ.లక్ష ఆదాయం లభించింది. పద్మాపురం గార్డెన్‌ను 1,200 మంది సందర్శించగా రూ.80వేలు పైబడిగా ఆదాయం వచ్చినట్టు నిర్వాహకులు తెలిపారు. వంజంగి హిల్స్‌లో పొగమంచు దట్టంగా కురిసింది. ఉదయం 11 గంటల వరకు మంచుతెరలు వీడలేదు. సూర్యోదయం, మంచు,మేఘాల అందాలను వీక్షించేందుకు పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు భారీగా ఆదివారం వేకువజామున చేరుకున్నారు. పొగమంచులోనే కొండలు ఎక్కి పర్యాటకులు సందడి చేశారు.



బొర్రాకు పోటెత్తిన పర్యాటకులు



చాపరాయిలో పర్యాటకులు

సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చరిత్రాత్మకం



ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న సచివాలయ ఉద్యోగులు

- గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా సీఎం జగన్ పాలన
- పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

సాక్షి,పాడేరు: మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన పరిపాలన అందిస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు.సచివాలయ వ్యవస్థ ఏర్పడి మూడేళ్లు అయిన సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సచివాలయం ఉద్యోగులు స్థానిక మండల పరిషత్‌సమావేశ మందిరంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చరిత్రాత్మకమన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకు పరిపాలన అందుబాటులోకి వచ్చిందని, అన్ని శాఖల ఉద్యోగులు నిరంతరం గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో 1.60లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. సచివాలయాల పరిధిలో సమస్యలు పరిష్కారానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రూ.20 లక్షలను ప్రభుత్వం మంజూరు చేయడం హర్షణీయమన్నారు. ఆ నిధులను అత్యవసర పనులకు వెచ్చిస్తామని చెప్పారు. ఏజెన్సీలో సచివాలయ ఉద్యోగులంతా తోటి గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా మరింత చురుగ్గా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అనంతరం సచివాలయ ఉద్యోగులు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఎంపీపీ ఎస్.రత్నకుమారి, మాజీ ఎంపీపీ రమణమూర్తి, సర్పంచ్‌లు రాంబాబు, రమణమ్మ, సచివాలయ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు లకే నానిపాత్రుడు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

దుర్గమ్మతల్లి ఉత్సవాలు ప్రారంభం


రంపచోడవరంలో దుర్గాదేవి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి


దుర్గమ్మతల్లికి పసుపు కుంకుమను తీసుకెళ్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పక్కన డాక్టర్ నరసింగరావు

- అమ్మవారికి ప్రత్యేక పూజలు
- తరలివచ్చిన భక్తులు

సాక్షి,పాడేరు: ఏజెన్సీలో పలు చోట్ల కనకదుర్గమ్మ ఉత్సవాలను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. పాడేరు మెయిన్‌రోడ్డులోని ఆస్పత్రి సెంటర్‌లో ఉత్సవాలను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావు ప్రారంభించారు. మట్టితో తయారు చేసిన కనకదుర్గమ్మ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం వేదపండితులు ప్రభాకరశర్మ మంత్రోచ్ఛరణ, భక్తుల శరణ ఘోష మధ్య విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా మహమ్మారి కారణంగా గత రెండేళ్ల నుంచి దసరా ఉత్సవాలు జరగలేదని, ఈ ఏడాది పట్టణంలో రెండుచోట్ల ఉత్సవాలను నిర్వహిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. విజయదశమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆమె కోరారు. వైస్ ఎంపీపీ శివకుమార్, సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి, ఉప సర్పంచ్ రాము,మాజీ సర్పంచ్ కన్నాపాత్రుడు, ఉత్సవ కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, శ్రీను, ఇ ప్రతినిధులు చంటి, బుజ్జి, రవీంద్ర భక్తులు పాల్గొన్నారు.అలాగే పంచాయతీ కేంద్రం కిండంగి గ్రామంలోను విజయదశమి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. జీసీసీ డిపో ఆవరణలో ఏర్పాటుచేసిన మండపంలో దుర్గమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు ప్రారంభించారు.

దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

రంపచోడవరం: రంపచోడవరంలోని దుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని సరస్వతి దేవీగా అలంకరించారు. ఆలయ అర్చకులు కుమార్‌శర్మ పూజలు నిర్వహించారు. అమ్మవారిని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజలకు వచ్చిన విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను ఎమ్మెల్యే ధనలక్ష్మి అందజేశారు. దసరా ఉత్సవాలను అల్లూరి సీతారామరాజు మోటార్ ఓనర్స్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగాయి. ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, సర్పంచ్ బొజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

మోదమ్మకు భక్తుల నీరాజనం

సాక్షి,పాడేరు: పాడేరు మోదకొండమ్మ తల్లిని దర్శించుకునేందుకు భక్తులు ఆదివారం భారీగా తరలివచ్చారు. మైదాన ప్రాంతాల నుంచి వచ్చిన భవానీ మాలధారణ భక్తులతో అమ్మవారి ఆలయం కళకళలాడింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షురాలు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్లి సింహచలంనాయుడు పర్యవేక్షణలో మణికంఠ అన్నదాన ట్రస్టు ప్రతినిధులు, భక్తుల సాయంతో అన్నసమరాధన కార్యక్రమంను నిర్వహించారు. భవానీ మాలధారులతో పాటు భక్తులు వచ్చిన అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. సొనాయి రాంప్రసాద్ కుటుంబ సభ్యులంతా ఆలయ ప్రాంగణంలో సుమారు 200 మందికి అదనంగా మధ్యాహ్న భోజనం అందించారు. బురవల్లి శివ కుమార్, గీతాంజలిలు భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి, ఉప సర్పంచ్ రాము, ఆలయ, మణికంఠ అన్నదాన ట్రస్ట్ ప్రతినిధులు రత్నం, శ్రీనివాసరావు, ముకుందు, కొట్టగుళ్లి రామారావు తదితరులు పర్యవేక్షించారు.అలాగే పట్టణంలో కామాక్షితల్లి ఉత్సవాల్లో బంగారం వర్తకులు, విశ్వబ్రహ్మణులంతా గుడివాడలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. కాంప్లెక్స్ రోడ్డులోని దుర్గమ్మతల్లి ఆలయంలోను అన్నసమరాధన జరిగింది.


అన్న సమారాధనలో పాల్గొన్న భవానీ భక్తులు

సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా అభియాన్


పెదబయలులో పరిసరాలు శుభ్రం చేస్తున్న సీఆర్‌పీఎఫ్ పోలీసులు


చింతూరు పాఠశాల ఆవరణను శుభ్రం చేస్తున్న సీఆర్‌పీఎఫ్ సిబ్బంది

పెదబయలు: సీఆర్‌పీఎఫ్ పోలీసులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ మనీష్ పాండే చెప్పారు. సీతగుంట పంచాయతీలో సీఆర్‌పీఎఫ్ -198 బెటాలియన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమాన్ని ఆ దివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో చెత్త తొలగింపు, జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారంలో ఒక రోజు డ్రైడే పాటించాలని కోరా రు. అసిస్టెంట్ కమాండెంట్ చరణ్ రాజ్, ఎస్‌ఐ మనోజ్ కుమార్ సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

చింతూరు: గాంధీ జయంతిని పురస్కరించుకుని సీఆర్పీఎఫ్ ఎఫ్-42 బెటాలియన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సిబ్బంది కలసి పాఠశాల ఆవరణలో చెత్త తొలగింపు కార్యక్రమం చేపట్టారు. బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ గౌడ మాట్లాడుతూ జాతిపిత దేశానికి చేసిన సేవలను ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలని, విద్యార్థులంతా తమ ఇంటి ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు రాకుండా నివారించవచ్చని సూచించారు.

వైనాట్ షోరూం ప్రారంభం


వైనాట్ షోరూం ప్రారంభిస్తున్న ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

ఎంవీపీకాలనీ(విశాఖ తూర్పు): పెదవాల్తేర్ కూడలిలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల విక్రయ సంస్థ వైనాట్ నూతన షోరూమ్‌ను విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఆదివారం ప్రారంభించారు. వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబులు పాల్గొని పలు విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైనాట్ సంస్థల అధినేత జుజ్జవరపు వెంకట రాయుడు మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల్లో 24 బ్రాంచ్‌లతో నాణ్యమైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల విక్రయాలతో వినియోగదారుల ఆదరాభిమానాలు పొందుతున్నట్లు తెలిపారు. విశాఖలో అందరి కంటే ప్రత్యేక తగ్గింపు ధరలతో ఉత్పత్తులను అందించనున్నట్లు పేర్కొన్నారు. టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్స్‌తో పాటు ఎలక్ట్రానిక్ ఉత్పత్తులన్ని తమ షోరూంలో అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని రకాల ఉత్పత్తులపై ప్రత్యేక ఆఫర్లు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు దిగ్గజ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి సంస్థల ప్రతినిధులు, వైనాట్ సంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన జెడ్పీ సీఈవో


ఎంపీ మాధవికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జెడ్పీ సీఈవో సత్యనారాయణ

కొయ్యూరు: అరకు ఎంపీ గొడ్డేటి మాధవిని జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణ ఆదివారం విశాఖాలో ఆమె క్యాంప్ కార్యాయలంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన సీఈవోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఇందులో భాగంగా ఆయన ఎంపీని ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాతో పాటు మన్యం ప్రాంతాలపై దృష్టి సారించి అక్కడ నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

పసరుమందు తినిపించడంతో చిన్నారి పరిస్థితి విషమం


అంబులెన్స్‌లో ఆస్పత్రి తరలిస్తున్న దృశ్యం

చింతపల్లి: అనారోగ్యంతో బాధపడుతున్న రెండేళ్ల చిన్నారికి తల్లిదండ్రులు పసరు మందు తినిపించడంతో తీవ్ర అస్వస్థకు గురైంది. దీంతో ఆదివారం స్థానిక కమ్యూనిటీ ఆస్పత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం నర్సీపట్నం ఏరియా ఆస్పత్రి తరలించారు. మండలంలోని అన్నవరం పంచాయతీ గాలిపాడు చెందిన కిల్లో సౌజన్య(2) మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. తల్లిదండ్రులు గ్రామంలో నాటువైద్యుడిని ఆశ్రయించి పసరు మందు పట్టించారు. ఒక్క సారిగా పరిస్థితి విషమించడంతో సీహెచ్‌సీకి తరలించారు. వైద్యాధికారి హిమబిందు పరీక్షలు నిర్వహించి ఆక్సిజన్ పెట్టి అంబులెన్స్‌లో నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. నాటు వైద్యులను ఆశ్రయించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఆమె కోరారు.

రక్తదాన శిబిరం విజయవంతం


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఐటీడీఏ పివో ఆర్.గోపాలకృష్ణ


రక్తదానం చేస్తున్న పాడేరు సీఐ సుధాకర్

సాక్షి,పాడేరు: మహాత్మాగాంధీ జయంతిని పురసస్కరించుకుని స్థానిక రెడ్ క్రాస్ సొసైటీలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. దీనిని ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ ప్రారంభించారు. పాడేరు సీఐ సుధాకర్‌తో పాటు పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు డాక్టర్ విజయ, గంగరాజు,ఈశ్వరరావు, సూర్యనారాయణ,కోటేశ్వరరావు,లోహిత జయలక్ష్మి,సింహాచలంలు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు 16 మేకల మృతి

మాడుగుల రూరల్: జాలంపల్లి పంచాయతీ శివారు కామకూటంలో ఆదివారం సాయంత్రం పిడుగుపాటుకు 16 మేకలు మృతి చెందాయి. పొలంలో మేకలు మేత మేస్తుండగా, ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతోపాటు పిడుగు పడటంతో పోతురాజుకు చెందిన 8 మేకలు, మఠం ఈశ్వరరావుకు చెందిన 5 మేకలు, శిరగం కళ్యాణానికి చెందిన 3 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

పాముకాటుకు మహిళ మృతి

మునగపాక: గొల్లలపాలెంలో పాముకాటుకు గురై మహిళా రైతు ఆదివారం మృతి చెందింది. బర్ల కొండమ్మ(65) ఆదివారం ఉదయం పాడి పనులు చేస్తుండగా పాము కాటు వేసింది. ఆమెను అనకాపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది.

గట్టెక్కిన కొండవాగుల కష్టాలు

- కల్వర్టులు నిర్మించిన ఐటీడీఏ
- పూర్తయిన నిర్మాణ పనులు
- సమస్య పరిష్కారంతో గిరిజనుల్లో ఆనందం


రాజవొమ్మంగి- అప్పలరాజుపేట గ్రామాల మధ్య పిసినికికాలువపై నిర్మించిన కల్వర్టు (నేడు)


రాజవొమ్మంగి నుంచి అప్పలరాజుపేట మధ్య ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగు (ఫైల్)

రాజవొమ్మంగి: గతంలో ఆ వాగులు దాటాలంటే వాటి ఉధృతి తగ్గేవరకు గంటల తరబడి వేచి ఉండాల్సిందే. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కొండవాగులపై కల్వర్టులు నిర్మించడంతో ఆయా ప్రాంతాల ప్రజలు సమస్య నుంచి గట్టెక్కారు. రాజవొమ్మంగి - అప్పలరాజుపేట గ్రామాల మధ్య పిసినికి కాలువపై రూ.20 లక్షలతో ఐటీడీఏ నిధులతో కల్వర్టు నిర్మించారు. ప్రస్తుతం వాగు పొంగి ప్రవహిస్తున్నా కల్వర్టు మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో పాటు మండలంలోని మరో ప్రమాదకరమైన ఆరు వాగులపై కాజ్‌వేలు, కల్వర్టులు నిర్మించారు. ఇందుకుగాను రంపచోడవరం ఐటీడీఏ పీవో గత ఏడాది దాదాపు రూ. కోటి వెచ్చించారు. వీటితో చేపట్టిన పనులు పూర్తయ్యాయి. కల్వర్టుల మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. రాజవొమ్మంగి నుంచి అప్పలరాజుపేట మధ్య కల్వర్టుకు రరూ.20 లక్షలు, లబ్బర్తి - రాజవొమ్మంగి గ్రామాల మధ్య నిర్మాణానికి రూ.20 లక్షలు, సింగంపల్లి- చిన్నయ్యపాలెం మధ్య కట్టడానికి రూ.16 లక్షలు, జడ్డంగి- చిన్నయ్యపాలెం మధ్య కల్వర్టు నిర్మాణానికి రూ.16 లక్షలు, వాతంగి- చికిలింత మధ్య రెండు కల్వర్టులకు రూ.20 లక్షలు ఐటీడీఏ వెచ్చించింది.

రైల్వే స్టేషన్లలో భారీ బందోబస్తు


అనకాపల్లి రైల్వే స్టేషన్లో సిబ్బందికి సూచనలిస్తున్న డీఎస్పీ సునీల్

అనకాపల్లి టౌన్: ఆర్‌ఆర్‌బీ ఫలితాల ప్రకటనలో తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ నిరుద్యోగులు, వివిధ సంఘాల నాయకులు రైలురోకో, రైల్వే స్టేషన్ల ముట్టడికి అవకాశముందని ముందస్తు సమాచారంతో స్థానిక రైల్వే స్టేషన్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ గౌతమీసాలి ఆదేశాల మేరకు స్టేషన్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆదివారం తెల్లవారుజాము నుంచే ఆర్పీఎఫ్, స్థానిక పోలీస్‌లు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్లోకి టికెట్ ఉన్న ప్రయాణికులను మాత్రమే అనుమతించారు. దీంతో రాత్రి వరకు ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోలేదు. అనకాపల్లి డీఎస్పీ బి.సునీల్, ఆర్పీఎఫ్ సీఐ మధు పర్యవేక్షించారు. పరవాడ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యలమంచిలి రైల్వే స్టేషన్ వద్ద..

యలమంచిలి: స్థానిక రైల్వే స్టేషన్ వద్ద సాయుధ, లా అండ్ ఆర్డర్ పోలీసులు ఆదివారం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. సీఐ షేక్ గఫూర్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రైల్వే స్టేషన్‌కు వచ్చి పోయే వారి కదలికలను నిశితంగా పరిశీలించారు. అనుమానిత యువకుల గుర్తింపు కార్డులను తనిఖీ చేశారు. రైళ్లలో ప్రయాణించేందుకు ఇతర మార్గాల ద్వారా ప్లాట్‌ఫాం వద్దకు చేరుకున్న వారిని సిబ్బంది ఆరాతీశారు. పరవాడ డీఎస్పీ పి. శ్రీనివాసరావు బందోబస్తు పర్యవేక్షించారు.

క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి చేయూత



జోగయ్య కుటుంబ సభ్యులకు రూ.లక్ష పరిహార చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

వీఆర్ పురం: మొద్దులగుడెం గ్రామానికి చెందిన మడకం జోగయ్య గతనెల విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఈ మేరకు ప్రభుత్వం ద్వారా మంజూరైన పరిహారం లక్ష రూపాయల చెక్కును రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదివారం రేఖపల్లిలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమానికి ముందుగా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో ఫణిధర్, వైస్ ఎంపీపీ భవాని, ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, సర్పంచ్‌లు రామారావు, నరసమ్మ , వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోపాల్, నాయకులు శ్రీనివాస్, గంగులు, మురళి, సత్యనారాయణ, బాలు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం

రేఖపల్లిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిని మున్నూరు కాపు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకుడు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం మున్నూరు కాపు కులస్తులకు బీసీ కులధ్రువీకరణ పత్రాలు మంజూరుకు చర్యలు తీసుకోవడం హర్షణీయమన్నారు. ఇందుకోసం ఎమ్మెల్యే ధనలక్ష్మి విశేషంగా కృషి చేశారని, ఆమెకు రుణపడి ఉంటామన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభం



ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ నీలవేణి, సర్పంచ్ అప్పారావు

అనంతగిరి: గుమ్మకోట పంచాయతీ కేంద్రంలో ఆధార్ కేంద్రాన్ని ఎంపీపీ శెట్టి నీలవేణి, సర్పంచ్ అప్పారావు ఆదివారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ చొరవతో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటుచేశామని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యనారాయణ, కార్యదర్శి రమణ, వీఆర్వో కోటి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జేసీ బంగ్లాలో పాము కలకలం



పామును పట్టుకున్న ఉదయ్‌భాస్కర్

సాక్షి, పాడేరు: జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ ఉంటున్న బంగ్లాలో ఆదివారం ఉదయం పాము కలకలం సృష్టించింది. సిబ్బంది పామును చూసి భయపడ్డారు. స్నేక్ క్యాచర్ ఉదయ్‌భాస్కర్‌కు సమాచారం ఇవ్వడంతో వచ్చి పామును పట్టుకున్నాడు. ప్రమాదకర కొమ్మతాచుపాముగా గుర్తించాడు. ఈ పామును అడవిలో వదిలిపెట్టారు. కొండ దిగువున బంగ్లా కావడంతో పాముల సంచారం అధికంగా ఉంటుంది.

అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల నిరసన



డ్రైనేజీలో మురుగును తొలగిస్తున్న నాయకులు

చింతపల్లి రూరల్: అధికారుల తీరును నిరసిస్తూ ఆదివారం పలువురు ప్రజాప్రతినిధులు డ్రైనేజీల్లో మురుగును తొలగించారు. మండల కేంద్రంలో డ్రైనేజీల్లో మురుగు పేరుకు పోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య స్పందన కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఐటీడీఏ అధికారులు సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డ్రైనేజీల పరిశీలనకు వచ్చిన అధికారులు ఇప్పటి వరకు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో జెడ్పీటీసీ బాలయ్య, ఎంపీపీ అనూషాదేవి, సర్పంచ్ పుష్పలత, మండల పార్టీ అధ్యక్షుడు రవి, వైస్ సర్పంచ్ నూరులు అధికారుల తీరను నిరసిస్తూ మురుగును తొలగించారు.

సూర్యనారాయణకు నివాళి

ముంచంగిపుట్టు: సుజనకోట మాజీ సర్పంచ్ మట్టం సూర్యనారాయణ పడాల్ వర్ధంతిని కొత్తసుజనకోటలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సూర్యనారాయణ సేవలను కొనియాడారు. రుక్మాంధర్, గాసిరావు, శంకరరావు, కొండ పడాల్ తదితరులు పాల్గొన్నారు.



అరకులోయలో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



దుంబ్రిగుడులో అనాథ చిన్నారులకు పాలడబ్బాలిస్తున్న యూనిటీ ఫర్ చారిటీ ట్రస్టు ప్రతినిధి నారాయణ



పెదబయలులో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వర్తక సంఘ నేతలు



హుకుంపేటలో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ తదితరులు



ముంచంగిపుట్టులో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మహాత్ముని మార్గం అనుసరణీయం

- ఘనంగా గాంధీ జయంతి
- వాడవాడలా సేవా కార్యక్రమాలు

అరకులోయ రూరల్: అహింస మార్గం ద్వారా దేశాన్ని బానిస సంకెళ్ల నుంచి స్వాతంత్ర్యాన్ని సాధించి తెచ్చిపెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని అల్లూరి జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి పౌరుడు గాంధీజీ అడుగుజాడల్లో నడవాలన్నారు. బాపూజీ ఆశయాలైన సత్యం, అహింసా మార్గాలలో పయనించాలన్నారు. మహాత్ముని ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని, జాతిపిత అడుగుజాడల్లో నడుస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గాంధీజీ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. వాడవాడలా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని నిర్వహించారు.

➠ అరకులోయలోని గిరిజన మ్యూజియం వద్ద గాంధీ విగ్రహానికి ఎంపీపీ ఉషారాణి తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యులు ఆనంద్‌కుమార్, భీమరాజు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి శ్రీను, నాయకులు సుందరావు, రామ్మూర్తి, రాజ్‌కుమార్, పూర్ణ, నాయక్, నర్సింగ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: అరకు సంతబయలులో యూనిటీ ఫర్ చారిటీ ట్రస్టు ఆధ్వర్యంలో అనాథ చిన్నారులకు పాలడబ్బాలు, సబ్బులు తదితర సామగ్రి పంపిణీ చేశారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర, సంస్థ ప్రతినిధులు నారాయణ, మేరీజోస్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, నాయకులు అర్జున్, రాంప్రసాద్, పద్మారావు, సాధురాం, దేవా, సురేష్, పెదబాబు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: వర్తక సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో నాయకులు సూరయ్య, సాంబశివరావు, కో–ఆప్షన్ సభ్యుడు అబ్దుల్లా, కోటేశ్వరరావు, రాధాకృష్ణ, గోవింద్, భాస్కరరావు, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ రాజుబాబు, వైఎస్సార్‌సీపీ అరకు పార్లమెంట్ విద్యార్థి విభాగ కార్యదర్శి సురేష్‌కుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, యువజన విభాగ జిల్లా కార్యదర్శి సత్తిబాబు, ఎంపీటీసీ నాగరాజు తదితరులున్నారు.

జి.మాడుగుల: పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకలో వైఎస్సార్‌సీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి ,ఎంపీడీవో లోహిత్ జయసాగర్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మత్స్యరాజు, ఏవో రవీంద్రబాబు, సర్పంచ్‌లు రాజులమ్మ, కొండమ్మ, రాంబాబు, ఎంపీటీసీలు నానాజీ, చిట్టిబాబు, విజయకుమారి, సన్యాసిదొర, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మత్స్యకొండంనాయుడు, నాయకులు గంగరాజు, బాబూరావు, పోతురాజు, అబ్బాయిదొర, రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పాలు, రొట్టెలను ఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య అందజేశారు. మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షురాలు పుష్పలత, మండల పార్టీ అధ్యక్షుడు రవి, ఎంపీటీసీ సభ్యురాలు దారలక్ష్మి తదితరులున్నారు.

కొయ్యూరు: పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు నూకరాజు, సర్పంచ్‌లు వెంకటలక్ష్మి, భవానీ, కన్నయమ్మ, బాలరాజు, ఎంపీటీసీలు మల్లికార్జున్, సభ్యుడు అప్పారావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి, కో–ఆప్షన్ సభ్యురాలు షేక్ అమ్మాజీ, నాయకులు సత్యారావు, శేఖర్, నరసింహమూర్తి, సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.కొండగోకిరిలో ఆ గ్రామాన్ని దత్తత తీసుకున్న మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన వేడుకలో ఏపీవో(జనరల్) సీహెచ్.శ్రీనివాసరావు, పీహెచ్‌వో కె.చిట్టిబాబు, కిషోర్, రమణ, చక్రధర్ తదితరులున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, ఎంపీడీవో కుమార్‌బాబు, ఎంపీటీసీలు వెంకటేశ్వర్లుదొర, సాయిబాబుదొర, పాపారావు, వంశీ, కో–ఆప్షన్ సభ్యుడు ఖాజావల్లీ తదితరులు పాల్గొన్నారు,

అడ్డతీగల: గాంధీ జయంతి కార్యక్రమంలో ఏపీసీసీ కార్యదర్శి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి, సర్పంచ్‌లు సత్యనారాయణ, నాగేశ్వరరావు, మురళీకృష్ణ, ఉప సర్పంచ్ సూర్యారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వెంకటేష్‌రాజు, నాయకులు అప్పారావు, శాంతకుమారి, తాతారావు, కుశరాజు, రవికుమార్, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండల కేంద్రంలో జరిగిన వేడుకలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ గంగాదేవి, తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఆర్ఐ జిలానీ, ఎస్ఐ చినబాబు, నాయకులు బాబి, చంద్రరావు, బాలకృష్ణ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకలో ప్రిన్సిపాల్ భరత్‌కుమార్ నాయక్, వైస్‌ప్రిన్సిపాల్ పద్మలత, అధ్యాపకులు పాల్గొన్నారు.



చింతపల్లి సీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అనూషాదేవి



మూలపేటలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ తదితరులు



అరకులోయ కాలేజీలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు



బాపూజీకి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ వెంకటలక్ష్మి



కూనవరంలో బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ తదితరులు



రాజవొమ్మంగిలో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



రంపచోడవరంలో బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు తదితరులు



ఎంపీడీవో కార్యాలయంలో పాల్గొన్న నాయకులు



గంగవరంలో బాపూజీ చిత్రపటం నివాళులర్పిస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ తదితరులు

గ్రామసభలతో సమస్యల పరిష్కారం



మంపలో మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్



రాజవొమ్మంగిలో హాజరైన గ్రామస్తులు



కూనవరంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, స్థానికులు

కొయ్యూరు: మంపలో ఆదివారం గ్రామసభ జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పడి మూడేళ్లు కావస్తోందని, ప్రభుత్వ పథకాలన్నీ ప్రజల చెంతకే చేరుతున్నాయన్నారు. సర్పంచ్ త్రినాథ్‌పడాల్, గాంధీ, వాసు, కొండ బాబు, సత్తిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. కంతారంలో నిర్వహించిన గ్రామసభలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి, మూలపేటలో జరిగిన సమావేశంలో జెడ్పీటీసీ నూకరాజు, ఎంపీటీసీ అప్పారావు, సర్పంచ్ వెంకటలక్ష్మి, చిట్టింపాడులో నూకాలమ్మ తదితరులు సచివాలయ సేవలు గురించి మాట్లాడారు.

రాజవొమ్మంగి: మండలంలోని 19 పంచాయతీల్లో ఉపాధి హామీ పనుల గుర్తింపులో భాగంగా మండల కేంద్రంలో సర్పంచ్ రమణి అధ్యక్షతన ఆదివారం గ్రామ సభ నిర్వహించారు. తొలుత గాంధీ జయంతిని పురస్కరించుకొని బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధి ఏపీఓ నాగరాజు ఉపాధి పనులను వివరించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలను ప్లాస్టిక్ రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అప్పారావు, కుశరాజు, సత్తిబాబు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండల కేంద్రంలో ససర్పంచ్ రాజమ్మ అధ్యక్షతన ఆదివారం గ్రామసభ జరిగింది. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ రాజమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు అనంతలక్ష్మి మాట్లాడుతూ 2022–23 సంవత్సరాంతానికి సంబంధించి 37 పనులకు రూ.43.20 లక్షలు మంజూరు కాగా, 15 పనులు రూ.25.93 లక్షలతో పూర్తయినట్టు చెప్పారు. గోదావరి వరదల కారణంగా వీధులన్నీ బురదమయంగా ఉన్నాయని, పారిశుధ్య పనులపై దృష్టి సారించాలన్నారు. కొత్త పనులను సమావేశంలో ప్రతిపాదించినట్టు ఫీల్డ్‌సిస్టెంట్ సత్యనారాయణ తెలిపారు. వైస్ ఎంపీపీ సాంబశివరావు, ఉప సర్పంచ్ హేమంత్, వీఆర్వో వెంకన్న పాల్గొన్నారు.

పేదల చెంతకే సంక్షేమ పథకాలు

- రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

ఎటపాక: అర్హులైన ప్రతీ పేదవాని చెంతకే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. ఎటపాక మండలం రాయనపేట గ్రామ సచివాలయం పరిధిలోని పాతకొండేపల్లి, పెనుబల్లి గ్రామాల్లో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి ఇంటింటికీ వెళ్లి యోగక్షేమాలతో పాటు సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినగ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పాలన అందుతోందన్నారు. పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తూ అన్ని వర్గాలకు ఆర్థికాభివృద్ధి కలిగిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతులు, సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. పాతకొండేపల్లిలో గ్రామ వలంటీర్, రోడ్లు, తాగునీటి సమస్యలను స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించారు. సంబంధిత అధికారులకు ఆయా సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కాక కామేశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉబ్బా సుస్మిత, సర్పంచ్ అలివేలు, ఎంపీటీసీలు వెంకటరమణ, వెంకట్రామిరెడ్డి, అంజలి, సొసైటీ చైర్మన్ వెంకటరామారావు, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో విఠల్‌పాల్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వాసు, నాయకులు ప్రశాంత్, రేవతి,కృష్ణబాబు, నాగేశ్వరావు, వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి

ఓటరు నమోదుకు దరఖాస్తులు

ముంచంగిపుట్టు: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటరు నమోదును ఈ నెల 7లోగా చేసుకోవాలని తహసీల్దార్ నర్సమ్మ తెలిపారు. ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ డిగ్రీ విద్యార్హత కలిగిన వారు ఓటు నమోదు చేసుకోనేందుకు ముందుకు రావాలని, 7వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. నవంబరు 23 నుంచి డిసెంబర్ 24వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారని, పునఃపరిశీలన చేసి డిశంబరు 30న తుది జాబితాను విడుదల చేస్తామన్నారు. నవంబరు 1వ తేదీ లోగా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా సమానమైన విద్యార్హత కలిగి ఉండాలని, ఓటరు నమోదుకు ఫారం 18లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయాల్లో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయన్నారు.

రుణ యాప్‌లపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సంతోష్

అరకులోయ: ఆన్‌లైన్ లోన్‌యాప్‌లపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎస్ఐ సంతోష్ అన్నారు. అరకు సీఐ దేముడుబాబు ఆదేశాలు మేరకు మండలంలోని బస్కీ పంచాయతీ కేంద్రంలోని ఆదివారం గిరిజనులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి, సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరం అందించాలన్నారు. రుణ యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దని, వ్యక్తిగత వివరాలను యాప్‌లలో పొందుపరచవద్దని సూచించారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో గిరిజన యువత ఉద్యోగాలపై దృష్టి సారించాలన్నారు. వైస్ ఎంపీపీ రామన్న, సర్పంచ్ రమేష్, నేతలు బాబూరావు, నగేష్ పాల్గొన్నారు.

మన్యం దుంపలకు గిరాకీ



విక్రయానికి సిద్ధం చేసిన చేమ దుంపలు



నాగలి దుంపలు

సాక్షి,పాడేరు : ఏజెన్సీలోని గిరిజన రైతులు మెట్ట, కొండపోడు భూముల్లో సేంద్రియ పద్ధతిలో సాగు చేసే నాగలి దుంపలు, చేమ దుంపల దిగుబడులు ఈ ఏడాది ముందస్తుగానే ప్రారంభమయ్యాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో ఈ దుంపల పంటకు కలిసొచ్చింది. దీంతో వాటిని తవ్వకాలు జరుపుతున్న గిరిజనులు వెనువెంటనే అమ్మకాలు చేపడుతున్నారు. శుక్రవారం పాడేరు పాతబస్టాండులోని కూరగాయల మార్కెట్‌కు నాగలిదుంపలు, చేమ దుంపల అమ్మకాలు జరిగాయి. నాగలి దుంపలు కిలో రూ.20తోను, చేమ దుంపలు బుట్ట రూ.200లతోను వ్యాపారులు కొనుగోలు చేయడంతో రైతులకు ఆదాయం నెలకొంది. మైదాన ప్రాంత వ్యాపారులు భారీగానే కొనుగోలు చేస్తున్నారు.

కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు



పూజలు అనంతరం కనకదుర్గ అమ్మవారి చెంత విద్యార్థులు



బందవీధిలో ఘటాలు, సారె ఊరేగింపులో భవానీ మాలధారులు, భక్తులు

అడ్డతీగల: శరన్నవరాత్రులు పురస్కరించుకుని కనకదుర్గ అమ్మవారికి ఆదివారం మూలానక్షత్రం కావడంతో విశేష పూజలు నిర్వహించారు.స్థానిక సినిమా హాలు కాలనీలో వేంచేసినకనకదుర్గ అమ్మవారి ఆలయంలో సరస్వతి పూజా కార్యక్రమాన్ని జరిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కనకదుర్గమ్మకు పూజలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, ప్రసాదాన్ని అందజేశారు. పవనగిరి క్షేత్రంలో సరస్వతీదేవి అలంకరణలో అమ్మవారికి అర్చనలు, సహస్రార్చన నిర్వహించారు. నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ గావించారు.

జి.మాడుగుల: కె.కోడాపల్లి పంచాయతీ బందవీధి గ్రామంలో శరన్నవరాత్రి వేడుకలు పురస్కరించుకొని భవానీ మాలధారులు వెన్నెలమ్మ తల్లికి ఘటాలను, సారె సమర్పించారు.

దుర్గమ్మ నామస్మరణతో ఊరేగింపుగా వెన్నెలమ్మ ఆలయ సన్నిధికి చేరారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

వై.రామవరం: దేవీ నవరాత్రులను పురష్కరించుకుని మండలంలోని చవిటిదిబ్బలు గ్రామ దుర్గామాత ఆలయంలో ఆదివారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చండీ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



చవిటిదిబ్బలులోని చండీ హోమంలో పాల్గొన్న భక్తులు

కృష్ణారావు మృతికి సంతాపం

జి.మాడుగుల: మాజీ వీఆర్ఏ బెదరా కృష్ణారావు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. జి.మాడుగుల తహసీల్దార్ కార్యాలయం పరిధిలో ఉవ్వాసింగిలో వీఆర్ఏగా గతంలో పనిచేశారు. అనారోగ్యంతో ఉన్న ఆయనను పీహెచ్‌సీకి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్టు కుటుంబీకులు తెలిపారు. కృష్ణారావు మృతికి జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ వెంకటలక్ష్మి, ఎంపీపీ కొర్రా లక్ష్మి, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీనివాస్ తదితరులు సంతాపం తెలిపారు.

అర్హులకు వ్యవసాయ రుణాలు

అరకులోయ రూరల్: అర్హులందరికీ వ్యవసాయ రుణాలు అందజేస్తునమని పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి శ్రీను తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 14 పంచాయతీల పరిధిలో ఇన పట్టాదారు రైతులుకు రుణాలు అందజేస్తామన్నారు. ప్రభుత్వం మూడవ విడతలో రూ.15 లక్షల రుణాలు మంజూరు చేసిందన్నారు. అర్హులై, సభ్యత్వం పొందిన రైతులకు అందజేస్తామని చెప్పారు. రైతులు రూ.650 చెల్లించి సొసైటీలో సభ్యత్వం పొందవచ్చన్నారు. మరిన్ని రైతులు సంబంధిత ధ్రువపత్రాలతో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.